క్లుప్తంగా

అన్నదానం


అన్నదానం చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

వేములవాడ: మై వేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 955 రోజులుగా నిత్యన్నదానం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం వందమదికి అన్నదానంతోపాటు స్వీట్లు పంపిణీ చేశారు. అన్నదాతలుగా బొందిల వనజ, బొందిల యశ్వంత్‌రాజ్, బొందిల శివాని, సన్నీలతోపాటు ట్రస్ట్ సభ్యులు మధు మహేశ్, ముప్పిడి శ్రీనివాస్, దేవేందర్, పొలాస రాజేందర్, నటరాజు, తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలుచేయాలి


మాట్లాడుతున్న మీస లక్ష్మణ్

సిరిసిల్లటౌన్: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మీస లక్ష్మన్ కోరారు. ఆదివారం సిరిసిల్లలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనాలివ్వాలని, వంట గ్యాస్, నిత్యావసర సరుకులు ప్రభుత్వమే సప్లై చేయాలని, డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అన్ని మండలాల ప్రతినిధులు మహేశ్వరి, నర్సవ్వ, లక్ష్మణ్, రాజమణి, విజయలక్ష్మి, రేణుక, సాయిలు, లక్ష్మీ, లావణ్య, సరోజన, లక్ష్మక్క, పోచమ్మ, రజిత, సత్తన్న, కవిత, రజిత, సుగుణ, కిషోర్, నర్సవ్వ, మల్లవ్వ, రాజవ్వ, సంతోష, జుబేదా, కవిత, లక్ష్మి, నర్సయ్య, కొండపేట, పోచవ్వ, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

రేపు హుండీ లెక్కింపు

వేములవాడ : వేములవాడ రాజన్న హుండీ ఆదాయాన్ని ఈనెల 12న లెక్కించనున్నట్లు ఈవో కృష్ణప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అధికారులు, సిబ్బంది సకాలంలో చేరుకోవాలని ఆదేశించారు.

పుస్తె మెట్టెలు అందజేత

ముస్తాబాద్: మండలంలోని మద్దికుంటలో నిరుపేద కుటుంబానికి చెందిన భట్టు సంజీవ్ కూతురు మీనాక్షి వివాహానికి ఎంపీపీ శరత్‌రావు పుస్తె మెట్టెలు, చీరను ఆదివారం అందజేశారు. మద్దికుంటతోపాటు ముస్తాబాద్ మండలంలో ఎంతో మంది పేదల వివాహానికి అండగా నిలుస్తున్న శరత్‌రావుకు ఉపసర్పంచ్ భూమయ్య, జింక తిరుపతి, కదిరె స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ



వేములవాడఅర్బన్: వేములవాడ ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం ప్రయాణికుల రద్దీ నెలకొంది. కార్తీక మాసం కావడంతో ఆదివారం భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో బస్టాండ్‌లో ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. రాత్రిపూట సమయానికి బస్సులు రాకపోకడంతో ఇబ్బందిపడ్డారు. బస్సుల కోసం ప్రయాణికులకు ఎదురుచూపులు తప్పలేదు.

పరామర్శ

సిరిసిల్లటౌన్: మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తౌటు కనుకయ్యను ఆదివారం పట్టణ బీఆర్‌ఎస్ నాయకులు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ప్రధాన కార్యదర్శి మ్యాన రవి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని ఫ్రెండ్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. అధ్యక్షుడిగా ఎడమల శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రంగు అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా సామల గణేశ్, కోశాధికారిగా జూకంటి శంకర్, సహాయ కార్యదర్శిగా ముక్క శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శిగా ఏరా శ్రీనివాస్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా చిట్యాల రత్నాకర్, మాదిరెడ్డి రవీందర్ రెడ్డి, తిరుణహరి జీవన్ మూర్తి వ్యవహరించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది దోర్నాల సంజీవ రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ వెంకటరమణ రెడ్డి, రిటైర్డ్ ఎంఈవో హన్మంత రెడ్డి, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంలింగారెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్, నగరం సత్యనారయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళకు గాయాలు

వేములవాడఅర్బన్: బస్సుదిగే క్రమంలో ఓ మహిళ కిందపడిపోగా గాయాలయ్యాయి. వేములవాడ ఆర్టీసీ బస్టాండ్‌లో సిరిసిల్లకు చెందిన వసంత బస్సు దిగే సమయంలో అదుపుతప్పి కిందపడింది. స్థానికులు చికిత్స నిమిత్తం ఆమెను వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బంధువులు అక్కడినుంచి ఆమెను సిరిసిల్ల ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

శిక్షణ కేంద్రం.. ఉపాధి మంత్రం

- 100 కుట్టు మిషన్ల పంపిణీ
- కుట్లు, అల్లికలతో వ్యాపారులుగా నిలదొక్కుకుంటున్న మహిళలు
- 350 మందికి శిక్షణ
- జిల్లాలో ఆదర్శంగా నిలుస్తున్న రాజన్నపేట నారీమణులు
- బ్యాంక్ రుణాలందిస్తూ అండగా నిలుస్తున్న నాబార్డ్

ఎల్లారెడ్డిపేట: వంటింటికే పరిమితమైన మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తున్నారు. కుట్లు, అల్లికలు, ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ పొంది ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో నాబార్డ్ ఆధ్వర్యంలో ఆరు నెలల కాలంలో 350 మంది మహిళలు మైక్రో ఎంటర్ ప్రైజ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎంఈడీపీ) కింద కుట్లు, అల్లికల్లో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు రుణ సౌకర్యం కల్పించి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారు. గ్రామాల్లోని గ్రామైక్య సంఘాల వీపీలు, సీఏలు ముందుగా గ్రూపులోని మహిళలకు శిక్షణపై అవగాహన కల్పించి ఆసక్తి ఉన్నవారిని ఎంపిక చేసి శిక్షణ ఇచ్చారు.

జిల్లాలో శిక్షణ పొందినవారు

జిల్లాలో ఆరు నెలల కాలంలో 560 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు శిక్షణ పూర్తి చేసుకున్నారు. జిల్లాలోని తంగళపల్లిలో 120, ఎమ్మెల్యే కేటీఆర్ దత్తత తీసుకున్న ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేటలో 350, సిరిసిల్ల మండలం ముష్టిపల్లిలో 30 మంది, సిరిసిల్ల రూరల్ మండలం పెద్దూర్‌లో 60 మంది శిక్షణ పూర్తి చేసుకొని ఆర్థిక సాధికారిత వైపు అడుగులు వేస్తున్నారు. శిక్షణ అనంతరం జూట్‌బ్యాగులు, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, అల్లికలు, ఎగ్జిబిషన్‌కు వినియోగించే ప్రత్యేకమైన వస్తువులను తయారు చేస్తున్నారు. వీరికి నాబార్డ్ అధికారులే బ్యాంకుల ద్వారా రుణాలందించి స్వయంగా వ్యాపారాలు పెట్టుకునేలా ప్రోత్సహిస్తున్నారు. మహా నగరాల్లో నిర్వహించే ఎగ్జిబిషన్లలో వీరు తయారు చేసిన ఫ్యాషన్ డిజైనింగ్ వస్తువులను విక్రయించుకునేలా చర్యలు తీసుకుంటున్నారు.

కేటీఆర్ ప్రోత్సాహమిలా..

రాజన్నపేట అభివృద్ధిలో ఆ గ్రామ రూపురేఖలు మార్చారు కేటీఆర్. గ్రామ మహిళలను స్వయం ఉపాధి వైపు నడిపించాలనే లక్ష్యంతో నాబార్డ్ అధికారులతో మాట్లాడి కుట్లు, అల్లికలు, ఫ్యాషన్ డిజైనింగ్‌పై శిక్షణ ఇవ్వాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి 100 కుట్టు మిషన్లు అందించారు. ఈ అవకాశాలను వినియోగించుకొని మహిళలు స్వయం ఉపాధితో ముందుకు సాగాలని అప్పట్లో కేటీఆర్ ఆకాంక్షించారు. అందరి సహకారంతో జిల్లా మహిళలు నేడు ఆర్థిక స్వావలంబనతో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.


గవ్వలపల్లి శిరీష

ఈ చిత్రంలో కనిపిస్తున్న మహిళ ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేటకు చెందిన గవ్వలపల్లి శిరీష. మహిళా సంఘం సభ్యురాలు. స్థానిక సీసీలు, వీవోల సూచనలతో అల్లికలు, ఫ్యాషన్ డిజైనింగ్‌పై శిక్షణ పొందింది. అధికారుల ప్రోత్సాహంతో 15 రోజుల వ్యవధిలోనే శిక్షణ పూర్తి చేసుకుంది. అప్పటివరకు ఉపాధి పనులకు వెళ్లిన శిరీష శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత స్వయం ఉపాధితో ముందుకెళ్తోంది. తాను తయారు చేసిన వస్తువులను విక్రయిస్తూ కుటుంబ పోషణకు బాసటగా నిలుస్తోంది. ఇలా జిల్లాలోని 350 మంది మహిళలు అల్లికలు, కుట్లు, ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ పొంది బతుకుపై భరోసాతో ముందుకెళ్తున్నారు.


న్యాలవెల్లి స్రవంతి

ఈ ఫొటోలో కనిపిస్తున్న మహిళ పేరు న్యాలవెల్లి స్రవంతి. రాజన్నపేట గ్రామంలో ఉపాధి అవకాశాల్లేక వ్యవసాయ పనులు చేస్తున్న క్రమంలో నాబార్డ్ అధికారులు గ్రామానికి వచ్చి అల్లికలు, కుట్లు, ఫ్యాషన్ డిజైనింగ్‌పై ముందుగా అవగాహన కల్పించారు. శిక్షణ పూర్తి చేసుకుంటే స్వయం ఉపాధితో బతుకొచ్చని చెప్పారు. వారి అవగాహనతో వ్యవసాయ పనులు వదులుకొని శిక్షణకు సిద్ధమైంది. తక్కువ సమయం 20 రోజుల్లో శిక్షణ పూర్తి చేసుకొని తాను తయారు చేసిన వస్తువులను నాబార్డ్ అధికారుల సహకారంతో మార్కెటింగ్ చేస్తూ ఉపాధి పొందుతోంది. జీవితంలో స్థిరపడి పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది.


శిక్షణ పొందిన వారికి కుట్టు మిషన్లు అందిస్తున్న నాయకులు

అవకాశాలు అందిపుచ్చుకోవాలి



నాబార్డ్ అధికారుల సహాయంతో కుట్లు, అల్లికలపై శిక్షణ పొందాం. మాకు ఉపాధి దొరకడంతో పాటు బయట ప్రపంచంతో సంబంధాలు ఏర్పడుతున్నాయి. అనేక రంగాల్లోని వ్యక్తులతో పరిచయాలు ఏర్పడి ఉపాధి అవకాశాలు మెరుగవుతున్నాయి.

– చెట్టిపల్లి రేఖ, రాజన్నపేట

కేటీఆర్ సహకారంతో..



కేటీఆర్ సహకారంతో కుట్లు, అల్లికలపై శిక్షణ పూర్తి చేసుకున్నాం. శిక్షణ కాలంలో ప్రతిరోజూ ప్రోత్సాహకంగా వేతనం అందించారు. శిక్షణ పొందిన వారికి కుట్టు మిషన్లు కేటీఆర్ అందజేశారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించిన వారికి రుణపడి ఉంటాం.

– మారోజు శ్వేత, రాజన్నపేట

స్వచ్ఛందంగా ముందుకొచ్చారు



కుట్లు, అల్లికలు నేర్చుకోవడానికి మహిళలు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. మాజీ మంత్రితో పాటు నాబార్డ్ అధికారులు వారిని ప్రోత్సహించి శిక్షణ ఇచ్చారు. జిల్లాలో ఎక్కువ మంది ఇక్కడ నుంచి శిక్షణ పూర్తి చేసుకున్న వారున్నారు. ఫ్యాషన్ డిజైనింగ్‌లో రాణిస్తూ ఉపాధి పొందుతున్నారు.

– ముక్క శంకర్, సర్పంచ్, రాజన్నపేట

ఆర్థికంగా అభివృద్ధి



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడానికే కుట్టు శిక్షణనిచ్చాం. భవిష్యత్తులో శిక్షణ పొందిన మహిళలకు బ్యాంక్ రుణాలందించి వారికి ఇష్టమైన రంగంలో దుకాణాలు పెట్టిస్తాం. మహిళలు తయారు చేసిన వస్తువులను నగరాల్లో జరిగే ఎగ్జిబిషన్లలో విక్రయించేలా ప్రోత్సహిస్తాం. శిక్షణ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది.

– పి.మనోహర్‌రెడ్డి, ఏజీఎం, నాబార్డ్

కేటీఆర్‌ను కలిసిన చైర్‌పర్సన్ దంపతులు


కేటీఆర్‌తో మాట్లాడుతున్న నాయకులు

సిరిసిల్లటౌన్: తుంటి మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకొని హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసీఆర్‌ను సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఆదివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను అడిగి తెలుసుకున్నారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు అడ్డగట్ల మురళి, మండల సత్యం తదితరులున్నారు.

కేసీఆర్ కోలుకోవాలని ప్రత్యేక ప్రార్థనలు


కేసీఆర్ ఫ్లెక్సీతో బీఆర్‌ఎస్ యూత్ నాయకులు

తంగళ్లపల్లి: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ త్వరగా కోలుకొని ఆయురారోగ్యాలతో ఉండాలని బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు సయ్యద్ అఫ్రోజ్ ఆధ్వర్యంలో హజరత్ సయ్యద్ షాదుల్లా హుస్సేన్ బాబాదర్గా బడాపహాడ్ (పెద్దగుట్ట) లోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అఫ్రోజ్ మాట్లాడుతూ కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ నాయకులు వంశీ, పవన్, రాకేశ్, విజయ్, ప్రణయ్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అభినందనల వెల్లువ


ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు

వేములవాడ: వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు.

రాజన్న ఆలయ ఈవో..

వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు రాజన్న ఆలయ ఈవో కృష్ణప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.

రూరల్ ఎస్సై, అధికారులు

ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసి వేములవాడకు చేరుకున్న ఆది శ్రీనివాస్‌కు అధికారులు అభినందనలు తెలిపారు. రూరల్ ఎస్సై మారుతి, ఎక్సైజ్ అధికారులు రాము, శ్రీనివాస్, ఇతర అధికారులు సైతం ఆదికి అభినందలు తెలిపారు. దివ్యాంగులు ఆయనను ఆత్మీయ సత్కారం చేశారు.

కోనరావుపేట: ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మండల నాయకులు కలిశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, మాజీ జెడ్పీటీసీ గొట్టె రుక్మిణి, నాయకులు ప్రభాకర్, వంగపెల్లి దేవరాజు, శంకర్, మహిపాల్‌రెడ్డి, లింభయ్య, కాశీరాం, కోనరావుపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దేవరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు, ఎస్సై అంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. వట్టిమల్ల, కనగర్తి, నిజామాబాద్, కోనరావుపేట గ్రామాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

బోయినపల్లి: లోక్ అదాలత్ సభ్యుడు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐన చెన్నమాధవుని రామరాజు వేములవాడలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను రామరాజు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు.

రుద్రంగి(వేములవాడ): రుద్రంగికి చేరుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కాలనీవాసులు, గ్రామస్తులు చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. వేములవాడలోని ఆయన ని వాసంలో సర్పంచ్ తర్రె ప్రభలత, నాయకులు, ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, గ్రా మశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దేశవేని ధర్మేంధర్, ఉపాధ్యక్షుడు బింగిశెట్టి వెంకటేశ్, సభ్యులు అంజయ్య, మోహన్, శ్రీనివాస్, డీసీసీ కార్యదర్శి తిరుపతి, నాయకులు శ్రీనివాస్, తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మండలకేంద్రానికి చెందిన నాలుగు బాధిత కుటుంబాలను వేమువాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట డీసీసీ కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, తర్రె లింగం, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోమర్, గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, నాయకులు గంగనర్సయ్య, మహేశ్, శ్రీనివాస్, విక్రమ్, వినోద్, ఎల్ల గంగాధర్, రవి, తదితరరులున్నారు.

మేడారం తరలిన నాయకులు

చందుర్తి(వేములవాడ): మేడారం సమ్మక్క- సారలమ్మకు కాంగ్రెస్ మండల నాయకులు ఆదివారం మొక్కులు చెల్లించుకున్నారు. వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ ఎన్నికల్లో గెలుపొంది, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బంగారం పంచి పెడుతామని పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, నాయకులు పులి సత్తయ్య కోరుకోగా మొక్కు చెల్లించుకున్నారు. కార్యక్రజుమంలో నక్క గంగాధర్, ఇల్లంతకుంట గణేశ్, దేవేందర్, మండలోజు బ్రహ్మానందచారి, ధారం చంద్రం, దొబ్బల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ముగింపు

ఎల్లారెడ్డిపేట (సిరిసిల్ల): మండలకేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ముగింపు (16 పండుగ)ను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆలయంలో శ్రీ విష్ణు సహస్ర పారాయణం, నిత్యారాధన, నివేదన ,తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించి 16 రోజులు పూర్తికావడంతో 16వ పండుగను సాంప్రదాయబద్ధంగా భక్తుల సమక్షంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్ ,వైస్ చైర్మన్ గంట వెంకటేశ్ గౌడ్, వేద పండితులు నవీన్ చారి, వేణుగోపాల చారి, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విహారయాత్రకు విద్యార్థులు

సిరిసిల్లఎడ్యుకేషన్: సిరిసిల పట్టణంలోని గోపాల్‌నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆదివారం ఉపాధ్యాయులతో కలిసి విహారయాత్రకు తరలివెళ్లారు. సిద్దిపేటలోని పలు ఆక్సిజన్ పార్క్, కోమటి చెరువు ప్రదేశాలను విద్యార్థులు సందర్శించారు. ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, తదితరులున్నారు.



అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనం పట్టివేత

ఎల్లారెడ్డిపేట: మండలంలోని గొల్లపల్లిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాన్ని ఎల్లారెడ్డిపేట పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. ఎస్‌హెచ్‌వో రవీందర్‌రెడ్డి తెలిపిన వివరాలు. గొల్లపల్లిలో ఇసుక లోడ్‌తో వస్తున్న పికప్ వాహనాన్ని ఆపగా.. అనుమతులు లేవని తెలిసింది. వాహన యజమాని గొల్లపల్లికి చెందిన ఆలకుంట రాజు ఆదేశాలతోనే పదిర మానేరువాగులో ఇసుకను నింపుకొని కామారెడ్డి వెళ్తున్నట్లు డ్రైవర్ శివరాత్రి మహేశ్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండడంతో వాహనాన్ని స్టేషన్‌కు తరలించి, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

వేములవాడ: వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన శరణ్య చదువుకు మన చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఆదివారం రూ.5వేలు ఆర్థికసాయంగా అందజేశారు. శరణ్య తండ్రి మృతిచెందగా తల్లి స్వప్న కూలి పని చేస్తూ జీవనం సాగిస్తోంది. తమవంత సాయంగా మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆర్థికసాయం అందించారు. ట్రస్ట్ ఇక్కడ ట్రస్ట్ సభ్యులు మోటూరి మధు, కొమ్మ నటరాజు, గజ్జెల రాజశేఖర్, విశ్వనాథుల శ్రీనివాస్, కట్ట శ్రీనివాస్, కొమురవెల్లి శివుడు, తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన గీత కార్మికుడిని ఆదుకోవాలి

బోయినపల్లి: తాటిచెట్టుపై నుంచి పడి గాయపడిన మండలంలోని మర్లపేట గ్రామానికి చెందిన గుర్రం రవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మండల గౌడసంఘం నాయకులు బొంగాని అశోక్, గడ్డం కిరణ్ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. రవికి ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలని కోరారు.

సేవకులుగా పనిచేస్తాం


మాట్లాడుతున్న కేకే మహేందర్ రెడ్డి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి

ఎల్లారెడ్డిపేట: ప్రజలకు పాలకులుగా కాకుండా సేవకులుగా ఉంటామని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికలలో కార్యకర్తలను ఎంపీటీసీలుగా, సర్పంచులుగా గెలిపిస్తామన్నారు. జిల్లా రైతుసంఘం మాజీ అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, కార్యదర్శి లింగంగౌడ్, రాజేందర్, రాజునాయక్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి..

గంభీరావుపేట(సిరిసిల్ల): ఆరు గ్యారంటీలను అందించి ప్రజల ముఖాల్లో ఆనందం చూడటమే లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా హాజరై మాట్లాడారు. ప్రజలు మార్పు కోరుకున్నారని కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సా.ధ్యమన్నారు. ఓడినా, గెలిచినా ప్రజల మధ్య ఉండి ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. అనంతరం కేకే.మహేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి కేబినెట్‌లోకి తీసుకోవాలని మండల కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేశారు. మండల అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమెరిశెట్టి తిరుపతి, ఎంపీటీసీ పర్శరాములు, జిల్లా సీనియర్ నాయకుడు గడ్డం నర్సయ్య, నాయకులు తిరుపతి గౌడ్, రాజిరెడ్డి, తిరుపతి గౌడ్, నర్సింలు, రాజ్‌వీరు, గంగిస్వామి, శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

సిరిసిల్ల టౌన్: పెద్దూరు ఎస్సీసెల్ వైస్ ప్రెసిడెంట్, సీనియర్ నాయకులు ర్యాకం అనిల్, శ్యాం, ఉదయ్, సాయిలు కేకే మహేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రశాంత్, ప్రశాంత్‌గౌడ్, సాయి, భాను, సాగర్, చిక్కు, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలుచేస్తాం

వీర్నపల్లి: రానున్న స్థానిక ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో పార్టీ అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. వందరోజుల్లో మిగతా గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మహిళా మండల అధ్యక్షురాలు జోగుల మంజుల, లెంకల లక్ష్మణ్, దేశరాజు కుమార్, గంగధారి సంజీవ్, బొంగు తిరుపతి, రాజు, చంద్రమౌళి, రాములు, కాంతయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

13న మండల సమావేశం

ముస్తాబాద్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 13న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమాదేవి తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.